# కార్యకర్తలే కథానాయకులు కావాలి

- పార్టీ గెలుపు కోసం కష్టపడి పనిచేయాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి..
- ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్‌కే ఉంది..
- రేవంత్ రెడ్డి 420.. ఓ బ్రోకర్
- ఓటమి భయంతోనే బీజేపీ అసత్య ప్రచారాలు
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- బీఆర్ఎస్‌లో చేరిన ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు


పెద్దవంగరలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు, చిత్రంలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబర్19 : బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, బూత్ స్థాయి కమిటీ మెంబర్లు గ్రామాల్లో ప్రతి ఓటరును కలిసి ప్రభుత్వ పథకాలను వివరించి ఓట్లు అభ్యర్థించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. గురువారం మండల కేంద్రంలో ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. 60 ఏండ్ల పాలనలో కరెంటు కష్టాలు, ప్రజల బాధలు ఎలా ఉండేవో నేటి తరానికి వివరించాలన్నారు. తెలంగాణ వచ్చాక అభివృద్ధిని.. రాక ముందు పరిస్థితులను ప్రతి ఒక్కరికీ వివరించాలని సూచించారు. సీఎం కేసీఆర్ సహకారంతోనే పుష్కలంగా నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని విధాలా డెవలప్ చేశానన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓటమి భయంతోనే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ప్రతి కార్యాలయం వద్ద బ్రోకర్లు ఉండేవారని, అలాంటి వ్యవస్థకు బీఆర్ఎస్ ప్రభుత్వం స్వస్తి పలికిందన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే దమ్మూ..ధైర్యం సీఎం కేసీఆర్‌కే ఉందన్నారు.

### రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై విరుచుకుపడ్డ మంత్రి

'రేవంత్‌రెడ్డి.. నువ్వు ఓ 420వి.. దద్దమ్మవు.. నీ లాగా బ్రోకర్ మాటలు నాకు రావు. ప్రజలు నన్ను నమ్మి ఏడు సార్లు గెలిపించారు. నువ్వు ఒకసారి పోటీ చేసిన కాడ మళ్లీ పోటీ చేయవు. ఎందుకంటే ఓడిపోతాననే భయం.. నువ్వో చిల్లర గాడివని దేశమంతా అంటోంది. నీ మాటలు ఎవరూ నమ్మరు. నీ పార్టీ వాళ్లే నిన్ను తిడుతున్నరు.. రూ.10 కోట్లు, రూ.20 కోట్లకు టికెట్లు అమ్ముకున్నవు.. నువ్వొచ్చినంకనే కాంగ్రెస్ నాశనమైందని మీ పార్టీ వాళ్లే అంటున్నరు' అని మంత్రి ఎర్రబెల్లి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు. 'ఓటుకు నోటు కేసులో జైలుకు పోయి వచ్చినోడు రాసిస్తే నువ్వు చదువుతున్న రాహుల్‌గాంధీ.. నీకు కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసు?, సింగరేణి గురించి ఏం తెలుసు?, మీ 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఇలాంటి ప్రాజెక్ట్ ఎక్కడైనా కట్టారా...?, కాళేశ్వరం ప్రాజెక్ట్ విలువ కూడా నీకు తెలియదు.. రూ.లక్ష కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది?, ఎవరో రాసిస్తే మాట్లాడటం కాదు. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడు' అని రాహులగాంధీ వ్యాఖ్య విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డికి ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులే గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

### ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దు
### రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

ఎన్నికల టూరిస్టులను నమ్మొద్దని, గ్రామాల్లోకి వచ్చే వారికి తగిన గుణపాఠం చెప్పి పంపాలని ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ సుధాకర్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు భవిష్యత్‌లో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే ప్రతి పల్లె, తండా అభివృద్ధి చెందిందన్నారు. అనంతరం ఉప్పరగూడెం, వడ్డెకొత్తపల్లి కాంగ్రెస్ నాయకులు బైన రామూజ్యోతి, ముస్కు అశోక్‌అశ్విని, సాంబరాజు, గ్యార వెంకన్న, దుంపల రఘు, మద్దెల శోభన్‌బాబు, పల్లె రాజు, దంతాలపల్లి సుందర్ బీఆర్ఎస్‌లో చేరగా, వారికి మంత్రి, సుధాకర్‌రావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి గోపాల్‌రావు, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, మాజీ జడ్పీటీసీ కమలాకర్, మండల మాజీ అధ్యక్షులు యాదగిరిరావు, సోమనర్సింహారెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ సోమారెడ్డి, నాయకులు సుధీర్‌కుమార్, శ్రీనివాస్, సునీల్‌రెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డి, మనోహర్‌గౌడ్, సమ్మయ్య, సుధాకర్, లింగమూర్తి, జ్ఞానేశ్వరాచారి, వెంకన్న, రాజుయాదవ్, వెంకట్రామయ్య,విక్రమ్‌రెడ్డి, గంగాధర్‌యాదవ్, రవి, యూత్ నాయకులు హరీశ్‌యాదవ్, అనుదీప్, రామ్మూర్తి, యాకన్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# మళ్లీ గెలిపిస్తే పాలేరులా పనిచేస్తా..

- ఒక్కో కార్యకర్త 200 మంది ఓటర్లు టార్గెట్‌గా పని చేయాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ఒక్కచాన్స్ అంటూ వచ్చే వారికి అవకాశం ఇవ్వొద్దు
- మానుకోటను ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తా..
- బీఆర్ఎస్ గెలుపునకు 35 రోజులు కష్టపడండి
- నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్


సమావేశంలో బీఆర్ఎస్‌కు జై కొడుతున్న కార్యకర్తలు

మహబూబాబాద్, అక్టోబర్ 19 : నియోజకవర్గంలోని ఒక్కో కార్యకర్త 200మంది ఓటర్లు టార్గెట్‌గా పనిచేస్తే ప్రతిపక్షాలకు డిపాజిట్లు కూడా దక్కవని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన 36 వార్డులకు బూత్ కమిటీలను నియమించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకుంటానని భరోసానిచ్చారు. అనేక త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఇతరులకు చేతికి అప్పగించొద్దని విజ్ఞప్తి చేశారు. మళ్లీ మనం గెలిపిస్తేనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 76ఏళ్లలో 46 ఏళ్లు కాంగ్రెస్ పార్టే పాలించిందని, దేశానికి, తెలంగాణకు వారు చేసిందేమీ లేదన్నారు. మళ్లీ ఒక్కచాన్స్ అంటూ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని, ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నమ్మి ఓటు వేయొద్దన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రైతులకు 24 గంటల కరెంట్, రైతుబంధు, బీమా పథకాలను బీఆర్ఎస్ అమలు చేస్తున్నదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అవన్నీ రద్దు చేస్తుందన్నారు. 24 గంటల కరెంట్ కావాలో.. కాంగ్రెస్ ఇచ్చే 3 గంటల కరెంట్ కావాలో ప్రజలే తేల్చుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతోపాటు సబ్బండ వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా తనపై నమ్మకంతో బీ ఫామ్ అందించిన కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలు మళ్లీ గెలిపిస్తే పాలేరులా పని చేస్తానన్నారు. ఇప్పటికే వేల కోట్ల రూపాయలు వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాని, మళ్లీ దీవించాలని కోరారు. సెంట్రల్ లైటింగ్, డివైడర్లు, రోడ్లు, డ్రైజేజీలు నిర్మించామని, ఇంకా శంకుస్థాపనలు చేసిన పనులు పూర్తి కావాలంటే బీఆర్ఎస్‌కు ఓటు వేయాలన్నారు. 35 రోజులపాటు కష్టపడి పని చేస్తే రానున్న ఐదేళ్లలో కార్యకర్తలు, నాయకులకు సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే మానుకోటను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చామని, రానున్న రోజుల్లో ఇండస్ట్రియల్ హబ్‌గా చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మార్నేని వెంకన్న, గద్దె రవి, గోగుల రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి, చిట్యాల జనార్దన్, గుండా రాజశేఖర్, మార్నేని శ్రీదేవీరఘు, ఎలేందర్, ఎల్లయ్య, సతీశ్, డౌలాగర్ శంకర్, జన్ను మహేందర్, మంగళంపల్లి రాజ్‌కుమార్, పెద్ది సైదులు, మండ విక్రం, యశ్వంత్, గంగాధర్, ప్రభాకర్, సుధగాని మురళి, యాదగిరిరావు, యాళ్ల పుష్పలతారెడ్డి, గుండ స్వప్న, శంకర్ మేస్త్రీ, సలీం పాల్గొన్నారు.

### కష్టపడి పని చేసే వారికి అధిక ప్రాధాన్యం

పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి అధిక ప్రాధాన్యం ఉంటుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురవారం మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మండ విక్రమ్‌గౌడ్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులు సుమారు వంద మంది శంకర్ నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.


గార్లలో మాట్లాడుతున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

గార్ల, అక్టోబర్19 : వచ్చేనెల ఒకటో తేదీన ఇల్లందులో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కోరారు. గురువారం ఆయన గార్ల మండల కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ దుర్గాప్రసాద్ ఇంట్లో ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో సమావేశం ఏరాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియను గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో అందరికీ సమాన గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఇల్లందులో జరిగే ప్రజాఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు.


ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరకుమారి

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అద్భుతం

- సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి, సంక్షేమం
- డోర్నకల్ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్

డోర్నకల్, అక్టోబర్ 19 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందుతున్నాయని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. గురువారం డోర్నకల్‌లో మాజీ కో ఆప్షన్ సభ్యుడు వాజిత్‌మియా, మాజీ సర్పంచ్ మాదా లావణ్యాశ్రీనివాస్, బిషప్ కోడిరెక్క పద్మారావు, కౌన్సిలర్ శీలం భాగ్యలక్ష్మితో పలువురు నాయకులు ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎస్ఐ చర్చి బిషప్ కోడిరెక్క పద్మారావుకు పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించగా, ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి కేటీఆర్ రూ.10 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. యాదవులు కోరిక మేరకు యాదవ భవనం, ముస్లింలకు ఖబ్రస్థాన్ నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. అమ్మపాలెం గ్రామాన్ని మరింత అభివృద్ధి చేశామన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందని, తెల్లరేషన్ కార్డుదారులకు రూ.5లక్షల బీమా, అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం, ప్రతి ఇంటికి రూ.400కే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని రూ.15లక్షలకు పెంచినట్లు తెలిపారు. దసరా పండుగ వరకు నియోజకవర్గంలోని అన్ని మండలాల కార్యకర్తలను కలవనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మండల అధ్యక్షుడు నున్న రమణ, ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరశాల విద్యాసాగర్, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, మున్సిపల్ వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి భిక్షంరెడ్డి, కౌన్సిలర్లు కాలా సురేందర్‌కుమార్ జైన్, బోరగళ్ల శరత్‌బాబు, పోటు జనార్దన్, బసిక అశోక్, పర్వీన్ సుల్తానా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు షేక్ అజిత్‌మియా, మారబోయిన రాంభద్రం, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, ఎంపీటీసీ నున్న మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు సతీశ్‌కుమార్,నాయకులు కొత్త వీరన్న, కాలాయశోధర్ జైన్, శంకర్, గౌస్, సలీం, కందుల మధు, పాల్గొన్నారు.

### కేసీఆర్‌తోనే ఇంటింటికీ సంక్షేమం

చిన్నగూడూరు, అక్టోబర్19: సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, రానున్న ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరాకుమారితోపాటు పలువురు నాయకులు గురువారం మండలంలోని ఉగ్గంపల్లిలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, కౌన్సిలర్లు కిషన్‌నాయక్, స్రవంతి, భద్రయ్య, లలిత, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్యులు మక్సూద్, లక్ష్మీనారాయణ, నాయకులు హుస్సేన్ మహిపాల్‌రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.